# వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పూర్ణ



కొత్తగూడెం, మార్చి07(కెరటం ప్రతినిధి)

బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో రెండవసారి ఎగువ సభ( రాజ్యసభ)కు ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి వద్ది రాజు రవిచంద్రను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ వారి స్వగృహం ఖమ్మంలో కలిసి సాలువతో సత్కరించి పూలబుకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ.. గాయత్రి రవి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి అన్నారు. అన్ని బడుగు బలహీన వర్గాలకు ఆయన చేరువై వారిని సంఘటితం చేయాలని ఆకాంక్షించే మంచి మనసున్న వ్యక్తి వద్దిరాజు రవిచంద్ర అన్నారు. వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ పార్టీలో చేరి 6 సంవత్సరాలైనా పార్టీ పట్ల, కార్యకర్తల పట్ల, పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి ఆయన్ను రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక చేశారని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మాజీ సీఎం కెసిఆర్ ఉన్న ఒక్క రాజ్యసభ స్థానాన్ని బీసీ బిడ్డ గాయత్రి రవికి కేటాయించడం గొప్ప విషయమన్నారు. పోటీతో గెలవని స్థానాలను మాజీ సీఎం కెసిఆర్ బడుగు బలహీన వర్గాలకు కేటాయిస్తూ.. వారిని అన్ని రంగాల్లో ముందుండేలా ప్రణాళికతో అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డీసీసీబీ మాజీ చైర్మన్ పదవినీ బీఆర్ఎస్ బీసీ బిడ్డ కూరాకుల నాగభూషణంకు కేటాయిస్తే ఆయనకు ఒక సంవత్సరం పదవీ కాలం వుండగానే తొలగించి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి






స్థానం లేకుండా చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఇక్కడే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించిందని, కాంగ్రెస్ పేదలను విస్మరిస్తూనే వస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువ నాయకులు బానోత్ రాజేష్, దరవత్ సూర్య, ధరావత్ కిరణ్, లావుడ్య ఖశిరామ్ పాల్గొన్నారు.

# భారతీయ మహిళలు విటమిన్ 'డి' లోపంతో పోరాటం

**- అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు**

హైదరాబాద్, మార్చి07(కెరటం ప్రతినిధి)

భారతీయ మహిళలు విటమిన్ 'డి' లోపంతో పోరాడుతున్నారని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'స్ట్రాన్ ఉమెన్ స్ట్రాంగ్ భారత్' థీమ్తో అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నటి కుశిత కల్లాపు హాజరయ్యారు. ఈ వేడుకలలో వైద్యులు మాట్లాడుతూ 90 శాతం మంది మహిళలు ఈ సమస్యతో సతమతమవుతున్నారని చెప్పారు. ఇది స్త్రీ ఎముకల ఆరోగ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ షర్మిల మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే ప్రగతిని వేగవంతం చేయవచ్చ న్నారు. వివిధ రంగాలలో పోటీ పడుతున్నప్పుడు సహజమైన సామర్థ్యాన్ని కోల్పోకూడదన్నారు. సాధికారత పొందిన మహిళ నిజమైన సంకేతం.. ఆమె ఎంతమందికి అధికారం ఇవ్వగలదన్న దానిపై







ఆధారపడి ఉంటుందన్నారు. మనిషి మీకు కావాల్సిన ప్రపంచాన్ని సృష్టించే వరకు వేచి ఉండేకన్నా, దానిని మీరే సృష్టించుకోవాలని తెలిపారు. ఈ ప్రకృతే ఆ శక్తిని ఇచ్చిందన్నారు. ఈ ప్రయాణంలో పురుషులను చేర్చుకోవాలని, ఆహ్లాదకరంగా మార్చుకోవాలని చెప్పారు. ఆరోగ్యపరంగా స్త్రీలందరూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకోవడం తప్పనిసరి అన్నారు. ప్రతీ కొన్ని నిమిషాలకు ఒక ప్రాణం సర్వైకల్ క్యాన్సర్తో పోతుందన్నారు. పదిహేను సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారు కేవలం రెండు షాట్లతో దీనిని నివారించవచ్చన్నారు. పెద్దవారైనప్పటికీ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) కన్సల్టెంట్ ప్రసూతి, గైనకాలజిస్ట్ డాక్టర్ స్వాతి గోగినేని మాట్లాడుతూ భారతీయ స్త్రీలందరికీ విటమిన్ డి లోపం ఉందన్నారు. వేషధారణ వల్ల కావచ్చు లేదా సూర్యరశ్మి తగలకపోవడం వల్ల కావచ్చు అన్నారు. ఇది ఇది విటమిన్ డికి ప్రధాన మూలమన్నారు. విటమిన్ డి లోపం అనేక లక్షణాలతో ముడిపడి ఉంటుందన్నారు. అవి నీరసం, తక్కువ శక్తి స్థాయిలు, అలసట, కండరాల నొప్పులు, ఎముకల నొప్పులు, శరీర నొప్పులు, ఋతు క్రమరాహిత్యం, పేలవమైన పునరుత్పత్తి ఫలితాలు అన్నారు. రోజూ కనీసం అరగంట నుంచి గంట వరకు సూర్యరశ్మి శరీరానికి తగలడం అవసరమన్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం మంచిదన్నారు. కాల్షియం, విటమిన్ డి ఆహారాలు అయిన పాలు, గుడ్డులోని తెల్లసొన, చేపలు, కాలేయం వంటి వాటిని తీసుకోవడం ముఖ్యమన్నారు. విటమిన్ డి తనిఖీ చేయించుకోవడం, సరైన మోతాదు తీసుకోవడానికి వైద్యుల సలహా తీసుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్ %ు% చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) కన్సల్టెంట్ ప్రసూతి వైద్యుడు %ు% గైనకాలజిస్ట్ %ు% ల్యాప్ సర్జన్ డాక్టర్ హారిక బోనం మాట్లాడుతూ సాధారణ బీఎంఐ నిర్వహించడం చాలా ముఖ్యమన్నారు. సాధారణ బీఎంఐ స్థాయిలు ఋతు సమస్యల నుంచి విముక్తి పొందేలా చేస్తాయన్నారు. గర్భం ధరించడంలో సమస్యలు, మెనోపాజ్ ఆందోళనలు తగ్గించబడతాయని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అపోలో క్రెడిల్ విటమిన్ 'డి' పరీక్షను అత్యంత తక్కువ ధరతో రూ. 199 కే చేస్తుంది.



## వద్దిరాజుకు అభినందనలు తెలిపిన కొల్లు పద్మ దంపతులు

కొత్తగూడెం, మార్చి07(కెరటం ప్రతినిధి)



బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో రెండవసారి ఎగువ సభ( రాజ్యసభ)కు ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి వద్ది రాజు రవిచంద్రను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి, బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ దంపతులు వారి స్వగృహం ఖమ్మంలో కలిసి సాలువతో సత్కరించి పూలబుకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఒక బిసి బిడ్డ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి, కార్యకర్తలకు, నాయకులకు తన వంతు బాసటగా నిలిచే విధానం మెచ్చి బిఆర్ఎస్ పార్టీ తరపున ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ స్థానాన్ని వద్దిరాజుకు కేటాయించడం సంతోషకరవిషయమన్నారు.



## జారే రామయ్య.. నీదీవెనలీవయ్య..

- మీ ఎమ్మెల్యే.. మీ ఇంట్లో.. కార్యక్రమానికి విశేష స్పందన
- ఎమ్మెల్యే స్వయంగా ఇంటికి రావడం పట్ల ప్రజల్లో ఆనందరేఖాలు

కొత్తగూడెం, మార్చి07(కెరటం ప్రతినిధి)

ఓట్లు పూర్తయిన వెంటనే ఒక సర్పంచ్ స్థాయి వ్యక్తి కూడా గ్రామంలోని స్థానిక ప్రజలకు ఇండ్లకు వెళ్లరు. కానీ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాత్రం ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందజేస్తూ.. అందరిచేతా ప్రశంసలు అందుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం అశ్వరావుపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా వారి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇదే క్రమంలో ఆయా గ్రామాలలో ప్రజలను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని మాట ఇస్తూ ముందుకు సాగుతున్నారు ఈ క్రమంలో తిరుమల కుంట నారాయణపురం పాపిడి గూడెం, కొన్ని ప్రాంతాలకు వెళ్లి ప్రజలలో మమేకమై నేరుగా వారి దగ్గరికి వెళ్లి ప్రభుత్వ పథకాలను అందించడం చాలా సంతోషకరమని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మ రాంబాబు, జడ్పిటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్, జేష్ట సత్యనారాయణ చౌదరి, ఎంపీటీసీ మిండ హరిబాబు, జూపల్లి రమేష్, దండా భక్తుల నరేష్, మోర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

